# Getting introduced to a stranger

**ఇంగ్లిష్ నేర్చుకోవడం ఒక ఎత్తైతే ఆ భాషను ధారాళంగా మాట్లాడగలగటం మరో ఎత్తు. గ్రామర్ తెలిస్తే చక్కటి ఇంగ్లిష్‌ను రాయగలం. అదే సంభాషణ విషయానికి వచ్చేసరికి వెంట వెంటనే మాట్లాడటానికి కొంత ఇబ్బంది ఎదుర్కొంటాం. తరచు మాట్లాడకపోవటం, సందర్భానికి తగిన వాక్యాలపై పట్టు లేకపోవడం ఇందుకు కారణాలు. వీటిని అధిగమించడానికి సందర్భోచిత వాక్యాల నుంచి ప్రారంభించి, నిరంతర ప్రాక్టీస్ ద్వారా గడ గడా మాట్లాడటం నేర్పడానికే 'స్పోకెన్ ఇంగ్లిష్' పాఠాలను ప్రారంభించాం. ఇక ప్రతి వారం వచ్చే పాఠాలను ఫైల్ చేసుకుని, చదివి మాట్లాడటం ప్రారంభించండి..**

ఒకర్ని మొదటిసారి కలిసేటప్పుడు వారితో ఎలా మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.. మొదటిసారి కలిసేటప్పుడు ఎవరైనా మనకి షేక్‌హ్యాండ్ ఇస్తూ 'How do you do?' అని అంటారు. దీనికి స్పందిస్తూ మనం కూడా 'How do you do?' అనాలి. మనల్ని మనం పరిచయం చేసుకునేటప్పుడు, 'Hi, I am Ram' అని చెప్పవచ్చు. ఇదే మనం మన ఆఫీసుకు సంబంధించిన వారు ఎవరినైనా కలసినప్పుడు, 'Good morning? Good afternoon/Good evening I am Ram' అని చెప్పవచ్చు.

- మనం కలిసిన వ్యక్తి పేరు తెలుసుకోవడానికి.. మీ పేరేమిటి? అనే అర్థంలో వినియోగించే వాక్యాలు...

What is your name?
Your name please?
May I know your name please?
Can I know your name please?
Could I know your name please?
May I know what your name is?

- మన కలిసిన వ్యక్తి ఏం చేస్తున్నారని అడగటానికి...

What do you do?
మీరు ఏమి చేస్తారు?
What are you doing?
మీరు ఏమి చేస్తున్నారు?
What is your occupation?
మీ వృత్తి ఏంటి?
May I know what you do?
మీరు ఏం చేస్తుంటారో (వృత్తి లేదా ఉద్యోగం ఏమిటో) నేను తెలుసుకోవచ్చా?
Can I know what you do?
మీరు ఏం చేస్తుంటారో నేను తెలుసుకోవచ్చా?
Could I know what you do?

మీరు ఏం చేస్తుంటారో నేను తెలుసుకోవచ్చా?

•మనల్ని ఏం చేస్తున్నారని ఎవరైనా అడిగితే...

I am working in an MNC.

నేను ఒక ఎంఎన్‌సీలో పనిచేస్తున్నాను

I am working as an accountant in a PVT LTD company.

నేను ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఎకౌంటెంట్‌గా పనిచేస్తున్నాను.

I am an ex/retired government employee.

నేను ఒక మాజీ/విశ్రాంత ప్రభుత్వోద్యోగిని

I am running my own business.

నేను నా సొంత వ్యాపారం చేస్తున్నాను

I am a student. నేను ఒక విద్యార్థిని

I am learning Java.

నేను జావా నేర్చుకుంటున్నాను

•ఒక వ్యక్తిని ఎక్కడ నివసిస్తారని అడగటానికి...

Where do you live?
Where do you reside?
Where are you put up?
Where are you living?
Where are you staying?
May I know where you live?

•మనం ఎక్కడ నివసిస్తున్నామో చెప్పడానికి..

I live at Rajiv nagar.
I reside at Rajiv nagar.
I am put up at Rajiv nagar.
I am living at Rajiv nagar.
I am staying at Rajiv nagar.
I live at Rajiv nagar in Hyderabad.

•ఒక వ్యక్తిని మొదటి సారి కలిసేటప్పుడు, వారిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పడానికి..

I am glad to meet you.
Glad to meet you.
I am pleased to meet you.
I am delighted to meet you.
I am glad to have met you.



SAKSHI

I am happy to make your acquaintance.

• ముందే తెలిసిన వ్యక్తిని కలిసినప్పుడు ఎలా ఉన్నారని అడగటానికి 'How are you?' అని అడుగుతారు. దానికి బదులుగా మనం బాగున్నామని చెప్పడానికి ఇన్ని రకాలుగా చెప్పవచ్చు...

I am fine, thank you.

I am fine, thanks.
Just fine, thanks.
Pretty well, thanks.
I am doing fine, thanks.
I am doing good, thanks.

• వాళ్లు మన గురించి అడిగాక, మనం కూడా వాళ్లని అడగాలంటే 'I am fine, thank you' చెప్పాక 'What about you?' అని అడగవచ్చు. ఎవరైనా మనల్ని ఇలా ప్రశ్నించినపుడు నేను కూడా బాగానే ఉన్నానని చెప్పడానికి 'I am fine too' లేదా 'I am also fine' అని చెప్పొచ్చు. ఈ సంభాషణను కొనసాగిస్తూ అంతా బాగుందా అని అడగటానికి...

How is life?
How is eveything?
How are things with you?
I hope that everything is fine with you.
I trust you are fine.
Is everything fine?

అంతా బాగుందని చెప్పడానికి 'Everything is fine' లేదా 'All is well' అనాలి.

• మనం ఒకర్ని చాలా రోజుల తర్వాత కలిసినప్పుడు, వారిని కలవడం ఆనందం కలిగించిందని చెప్పడానికి..

It's nice to see you after so many days.

ఇన్ని రోజుల తర్వాత మిమ్మల్ని కలవడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది.

It is good to see you again.

మిమ్మల్ని కలవడం చాలా సంతోషం

It's a pleasure seeing you after so many days. I am so delighted to see you after so many days.

It's wonderful to see you again.

మిమ్మల్ని మళ్లీ కలవడం నాకు ఎంతో బాగుంది.

I am very hapy to see you after so long.

మిమ్మల్ని ఇంత కాలం తర్వాత కలవడం నాకు చాలా సంతోషం కలిగించింది

SAKSHI

●ఒకర్ని చాలా రోజుల తర్వాత కలిసామని చెప్పడానికి...

It is a long time that I saw you.

మిమ్మల్ని చూసి చాలా రోజులవుతోంది?

It has been quite some time that I saw you.
I didn't get to see you for quite some time.
I didn't get a chance to meet you for quite some time.

మిమ్మల్ని కలవడానికి కొంత కాలంగా నాకు అవకాశం దొరకలేదు.

I am meeting you after such a long time.

మిమ్మల్ని నేను చాలా కాలం తర్వాత కలుస్తున్నాను

I haven't seen you for quite some time.

మిమ్మల్ని కొంత కాలంగా నేను చూడలేదు

●దీనికి సమాధానంగా ఏదో పని పడింది అని చెప్పడానికి...

I was busy with some work.

నేను ఏదో పని హడావుడిలో ఉన్నాను

I was held up with some work.

నేను ఏదో పనిలో ఉండిపోయాను

I was tied up with some work.

నేను ఏదో పని హడావుడిలో చిక్కుకుపోయాను

I had some work.

నాకు ఏదో పని ఉంది.

●ఒకరితో మాట్లాడాక ఇక తాను వెళ్లాలని చెప్పడానికి...

I have to go now.
I must go now.
I should go now.

*-English Academy*

SAKSHI